


నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

**రిపోర్టర్లు కావలెను**

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

**అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.**

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

**9100900918**
**9100900931**

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | శనివారం | 16- 08- 2025 | సంపుటి : 1 | సంచిక : 75 | పేజీలు : 8 | వెల : 4/-



## ఏక్ లాక్ కరోడ్ రూపియా!



- యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- లక్ష కోట్లతో యువతకు ప్రత్యేక నిధులు
- రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం
- మిషన్ సుదర్శన్ చక్రను ప్రకటన
- దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి.. ప్రసంగించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేం దుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు.వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభి వృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగిం చిన ప్రధాని.. ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జిఎస్టీ, యువత కోసం కొత్త

మిగతా 3వ పేజీలో..

## కాంగ్రెస్ పాలన..
# ఓ చరిత్ర



- ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన
- అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- గోల్కొండ కోటలో త్రివర్ణ పతాకం ఎగురేసిన సిఎం రేవంత్

**హైదరాబాద్- నేటి ప్రభాతసూర్య :**

సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సం క్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశా నికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభు త్వం పాలన సాగిస్తోందన్నారు.తమ ఆలో చనలో స్పష్టత ఉందని, అమలులో పారద ర్శకత ఉందన్నారు.అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు.ఈ సం దర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతం త్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శతృవులైన బ్రిటీ షర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవ హర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజా స్వామ్యపాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసం గాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు,

మిగతా 2వ పేజీలో..





## కనీస అవగాహన
# లేని రాహుల్

- ఓట్ల చోరీ జరిగితే బిజెపి సీట్లు ఎందుకు తగ్గుతాయి
- ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి
- తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించిన 'హర్ ఘర్ తిరంగా'

మిగతా 2వ పేజీలో..

## శూన్యం నుంచి సునామీ
# సృష్టించిన కేసీఆర్

- ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు
- ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కెటిఆర్

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశం సించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోట కూరి రచించిన ప్రజా యోధుడు పుస్త కాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు. 2004లో భారత దేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్స రాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా

మిగతా 2వ పేజీలో..





## దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో మహేశ్ కుమార్ గౌడ్

3 లో..

## వార్ ఆపితేనే వాణిజ్యం



- ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపాలని రష్యాకు కండిషన్
- పుతిన్‌తో భేటీకి ముందు ట్రంప్ కీలక వ్యాఖ్యలు

4 లో..

## హామీల అమలుతో
# పాటు సంక్షేమం

- ఇందిరమ్మ ఇంటికి 5 లక్షలు సాయం
- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు
- సిద్దిపేటలో జెండా ఆవిష్కరణ సభలో పొన్నం




**సిద్ధిపేట- నేటి ప్రభాత సూర్య :**

ఇచ్చిన హామీలను అమలుచేయడంతో పాటు, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంత్రి పొన్నం ప్రభా కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం మంత్రి పొన్నం స్వీకరించారు. ఈ సంద ర్భంగా పొన్నం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డుల పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని కొత్త కుటుంబ సభ్యులు పేర్ల మార్పులు చేర్పులు కూడా చేయడం జరి గిందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున

మిగతా 4వ పేజీలో..

## రెండేళ్ల పాలనలో అప్పులు.. పన్నులు



### రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు

**సిద్ధిపేట- నేటి ప్రభాత సూర్య :**

మాజీ సిఎం కెసిఆర్ ప్రజలపై పన్నుల భారం దించితే.. సిఎం రేవంత్ రెడ్డి పెంచుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం మోపారని అన్నారు. సిద్ధిపేటలోని తన క్యాంప్ కార్యాలయం లో హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల పై పన్నుల భారం పై హరీష్ రావు మండిపడ్డారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నారని, అసలే ఆర్థిక మాంద్యం.. వరసగా రెండో నెల డిఫ్లేషన్ లో ఉందని తెలియజేశారు. తెలంగాణలో వరసగా ఇది రెండో సారి అని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తుందని మండిపడ్డారు. రెండు నెలల నుంచి ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ లో రెండు వేల కోట్ల భారం పడిందని, గతంలో 100 సర్వీస్ టాక్స్ ను 200 లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెహికిల్ సర్వీస్ టాక్స్ 400 నుంచి వన్ పర్సంటేజ్ కు పెంచారని, రోడ్ టాక్స్, మోటార్ సైకిల్ టాక్స్‌ను నాలుగైదు వేలకు పెంచారని అన్నారు. రెండు నెలల నుంచి పెనాల్టీల రూపంలో రెండు వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. గతంలో 7100 కోట్లు- టాక్స్ వసూలు అయితే..

మిగతా 3వ పేజీలో..

## బాపూ.. నా కొడుకు
# అమెరికా పోతాండు

- కేసీఆర్ ఆశీస్సుల కోసం ఎర్రవల్లికి కవితక్క
- ఫాంహౌస్‌లో కొడుకుతో కలిసి దీవెనలు
- బాస్ పిలుపుతో ఫాంహౌస్‌కు గులాబీలు!



**గజ్వేల్- నేటి ప్రభాత సూర్య :**

తన కొడుకు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళుతున్న సందర్భంగా తెలం గాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవి త తన తండ్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీ ఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ మేరకు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు. కవిత చిన్న కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లనున్నారు. ఈ నేప థ్యంలో అతడికి తన తల్లిదండ్రుల ఆశీ ర్వాదం ఇప్పించేందుకు కవిత అత్తింటి వారితో కలిసి ఫామ్ హౌస్‌కు చేరుకు న్నారు. ఆదివారం తెల్లవారుజామున తన కుమారుడితో కలిసి.. కవిత అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నారు. 15 రోజుల పాటు కవిత అమెరికాలో ఉండనున్నారు. కుమారుడిని అమెరికా యూనివర్శిటీ-లో జాయిన్ చేసి కొన్ని రోజులు ఆమె అక్కడే ఉండి.. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఇప్పటికే కవిత పెద్ద కుమా రుడు అమెరికాలో ఉన్నత విద్య పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక

మిగతా 4వ పేజీలో..



## కాశ్మీర్‌లో 60 మంది

- క్లౌడ్ బరస్ట్ ఘటనలో మృతుల సంఖ్య
- వంద మందికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు

4 లో..



## గాంధీలది త్యాగాల చరిత్ర

- బిజెపికి అలాంటి చరిత్ర లేదు: జగ్గారెడ్డి
- గాంధీ కుటుంబీకులను విమర్శించడమే వారి లక్ష్యం
- స్వతంత్ర పోరాటంలో బీజేపీ పాత్ర శూన్యం

3 లో..

నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
GENERAL జనరల్





## రాజ్‌భవన్ ఎట్‌హోమ్‌కు సిఎం రేవంత్ హాజరు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం రేవంత్‌రెడ్డి , డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు- పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన వారి వద్దకు గవర్నర్, సీఎం వెళ్లి పలకరించారు. ఏటా స్వాంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇలా కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

- హైదరాబాద్ అభివృద్ధిలో ఎందరిదో పాత్ర
- పెట్టుబడుల కోసం తిరుగుతూ.. సొంతవారిని వదులుకుంటామా
- క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహాలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40 విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ



సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహాలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు-బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహాలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ- అంటే.. కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డం. డిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు డిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి డిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ- అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది, 11 రేడియల్ రోడ్డులు ప్లాన్ చేస్తున్నాం. హైడ్రా ఎందుకు తెచ్చాం. చెరువులు మనమే మూసేస్తిమి. నీళ్ళు ఇంట్లకు రాకుంటే ఎటు- పోతాయి. యుద్ధం వచ్చినప్పుడు సైనికులే కాదు.. అక్కడక్కడ సామాన్యులు కూడా చనిపోతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# కాంగ్రెస్ పాలన ఓ చరిత్ర

మొదటిపేజీ తరువాయి..

ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక,సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆనాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్ర్యం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పంతీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్నివిజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం.ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను.ఆ స్ఫూర్తితోనే తెలంగా ణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు,యువత భవితకు పెద్ద పీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ-పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి



విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి,మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు' అని సీఎం తెలిపారు. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణ మాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు ఈ సాయం అందించాం.కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టు-బడి సాయం అందించాం.పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేంఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీడీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం. మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం. ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్‌డే'గా జరుపుకోవాలని నిర్ణయించాం.మసకబారిన ఆరోగ్యశ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700కోట్ల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యా రోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి- తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు ఆదా అయ్యింది.ఇటీవలే 200కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షే మం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు- సమకూ ర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేదించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు.

## శూన్యం నుంచి సునామీ సృష్టించిన కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..



లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీ-డీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటు-న్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీ-ఆర్ గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ-లతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ- అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్ అని గుర్తు చేశారు.

## కనీస అవగాహన లేని రాహుల్

మొదటిపేజీ తరువాయి..

ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు- వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు- మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు- గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యునిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగు తున్నాయని ఆరోపించారు. మైనారిటీ-లు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## జిఎస్టీ మోసంలో వ్యాపారి అరెస్ట్

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

జీఎస్టీ మోసం బయటపడింది. ఈ కేసులో అంబికా స్టీల్ మేనేజ్‌మెంట్ పార్టనర్‌ను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. సరుకుల వాస్తవ రవాణా లేకుండా ఈ-వే బిల్లులు సృష్టించినట్టు- నిర్ధరణ అయింది. నకిలీ ఇన్‌వాయిస్‌లు జారీ చేసి తప్పుడు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందినట్టు- గుర్తించారు. ఈమేరకు రాష్ట్ర జీఎస్టీ అధికారుల ఫిర్యాదుతో ఈ ఏడాది జులై 30న అంబికా స్టీల్ మేనేజింగ్ పార్టనర్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. గోవాకు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
GENERAL జనరల్

# కాంగ్రెస్‌లో చేరిన రంగారెడ్డి బిఆర్ఎస్ నేతలు



**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతతో పాటు- 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాజేంద్ర నగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ నేతలు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసారు. బి ఆర్ ఎస్ పార్టి కీ చెందిన సంఘసేవకుడు సోమ శ్రీనివాస్ గుప్తా తో పాటు- సుమారు 250 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా అన్నారు.

## డిజిపి జింతేందర్‌కు మాతృ వియోగం



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** రాష్ట్ర డీజీపీ జితేందర్‌కు మాతృవియోగం కలిగింది. జితేందర్ తల్లి కృష్ణ గోయల్(85) శుక్రవారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కృష్ణ గోయల్.. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శనివారం ఉదయం మహాప్రస్థానంలో డీజీపీ తల్లి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కృష్ణ గోయల్ మృతిపట్ల సిఎం రేవంత్ రెడ్డి, పలువురు రాజకీయ నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సంతాపం ప్రకటించారు. రాష్ట్ర డీజీపీ జితేందర్ మాతృమూర్తి మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. జితేందర్ కుటు-ంబానికి ఇది తీరని లోటు- అని పేర్కొన్నారు. వారి మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబసభ్యులకు దేవుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.


## ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

**25మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు**

**వరంగల్- నేటి ప్రభాత సూర్య :** రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారు ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టింది. వరంగల్ నుంచి తొర్రూరు వైపుకు వెళ్తున్న బస్సుని వరంగల్ వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 25మందికీ ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్ లో సుమారు 44 మంది ప్రయాణికులు వున్నట్టు- ప్రాథమిక సమాచారం. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులను 108లో చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు. లారీ క్యాబిన్లో లారీ డ్రైవర్ ఇరుక్కుపోయాడు. జెసిబి సహాయంతో లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను బయటకు తీశారు. సుమారు 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికుల హాహాకారాలతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారింది.

## గాంధీలది త్యాగాల చరిత్ర

**బిజెపికి అలాంటి చరిత్ర లేదు: జగ్గారెడ్డి**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో బిజెపి పాత్ర ఏమీ లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పూర్వీకులను అడిగితే వాస్తవాలు ఏమిటో చెబుతారని ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఏఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై విమర్శలు చేయడమే లక్షంగా పెట్టుకున్నారని బిజెపి నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్యాగాల గురించి తెలియని బిజెపి నాయకులు త్యాగాల కుటుంబంపై నిందలు వేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. ధర్మం గురించి మాట్లాడే బిజెపి నేతలకు వారసత్వం గురించి తెలియదా? అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కుటుంబం కాశ్మీర్‌లోని బ్రాహ్మణ కుటు-ంబానికి చెందిన వారన్నారు. సోనియా, రాహుల్ గాంధీలకు ఉన్న గొప్ప గుణం బిజెపి నేతల్లో ఎవరికైనా ఉందా? అని ఆయన ప్రశ్నించారు. దేశ ప్రజలు గతంలో సోనియా గాంధీని ప్రధానిని చేయాలన్న భావనతో కాంగ్రెస్‌ను గెలిపిస్తే, సోనియా గాంధీ ఆ పదవిని తీసుకోకుండా ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను నియమించారన్నారు. త్యాగాల గురించి మీకు తెలుసా? అని ఆయన ప్రశ్నించారు. తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోతే కొట్లాడుతానని జగ్గారెడ్డ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## పార్టీ మార్పు ఊహాగానాలు మాత్రమే

**ప్రచారాలను తిప్పికొట్టిన పైలట్ రోహిత్ రెడ్డి**



**వికారాబాద్- నేటి ప్రభాత సూర్య :** పార్టీ మార్పుపై మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి క్లారిటీ-ఇచ్చారు. తాను పార్టీ మారుతానని వస్తున్న పుకార్లను నమ్మొద్దంటూ తాండూరు మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. సోషల్ మీడి యాలో తనపై వస్తున్న వార్తలను ఖండించారు. ప్రజలను మభ్యె ఎట్టేందుకు తనపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారన్నారు. గువ్వల బాలరాజును తానే పంపించానని మరికొందరి ఎమ్మెల్యేలను బీజేపీలోకి తీసుకెళ్తానన్నది అవాస్త వమన్నారు. బీజేపీ తనపై ఎన్ని కుట్రలు చేసిన వారికి లొంగలేదని స్పష్టం చేశారు. సొంత లాభంకన్న తాండురు అభివృద్ధి ముఖ్యమన్నారు. బీఆర్ఎస్‌లో సైనికుడిలా పనిచేస్తానని చెప్పారు.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవెర్చాలని డిమాండ్ చేశారు. త్వరలో నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయ కులతో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడు రాంచందర్‌రావు సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే, ఆ షాక్‌నుంచి బీఆర్ఎస్ పార్టీ తేరుకోక ముందే తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి కారు పార్టీకి రాజీనామా చేసి త్వరలోనే బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లుగా వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేశాయి.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

**వరంగల్- నేటి ప్రభాత సూర్య :** రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారు ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టింది. వరంగల్ నుంచి తొర్రూరు వైపుకు వెళ్తున్న బస్సుని వరంగల్ వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 25మందికీ ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్ లో సుమారు 44 మంది ప్రయాణికులు వున్నట్టు- ప్రాథమిక సమాచారం. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులను 108లో చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు.

# నీటి వాటాల విషయంలో రాజీలేదు

- కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
- హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ
- కాళేశ్వరంతో అప్పులకుప్ప చేసిన గత ప్రభుత్వం
- గోల్కొండ కోటపైనుంచి సిఎం రేవంత్ ప్రసంగం

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతా కాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరి-కై-నా ఇచ్చేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటిషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేడుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే



ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి వెళ్లారు. దీనిలో 6 లక్షల 71 వేల 757 కోట్ల అప్పులు.. ఉద్యోగుల, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40 వేల 154 కోట్లు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు లక్షా 9 వేల 740 కోట్లు. గత పాలకులు చేసిన అప్పును సర్వీస్ చేయడానికి ఇప్పటి దాకా అసలు రూపేణా లక్షా 32 వేల 498 కోట్లు, వడ్డీలకు 88 వేల 178 కోట్లు- అలిసి మొత్తం 2 లక్షల 20 వేల 676 కోట్ల డేట్ సర్వీసింగ్ చేశాం' అని సీఎం చెప్పారు.

## దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

దొంగ ఓట్లపై రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సింగిల్ బెడ్ రూం ఉన్న ఇంట్లో 45 మంది ఓటర్లా? అని విస్మయం వ్యక్తం చేశారు. ఓట్ల దొంగతనం జరిగిందని తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాంధీ భవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను పథకం ప్రకారం తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసిందన్నారు. మహారాష్ట్ర పార్లమెంటు- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, దీంతో వారి

**గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో మహేశ్ కుమార్ గౌడ్**



కళ్ళలో కనిపిస్తున్న ఆనందం చూస్తే ఇందిరమ్మ పాలన గుర్తు వస్తున్నదని ఆయన తెలిపారు. కులగణన చేసి బిసి బిల్లు తీసుకుని రావడంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్టమైందన్నారు. కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే దేశానికి స్వాతంత్ర్యం రావడం అంత తేలికైన పనేమి కాదన్నారు. బ్రిటిష్ పాలకుల అడుగులకు మడుగులు వత్తారని, స్వాతంత్ర్యం వద్దు అని అన్నారని ఆయన బిజెపి నాయకులనుద్దేశించి విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకుడు, మాజీ ఎంపి వి. హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల పాలనలో అప్పులు.. పన్నులు

మొదటిపేజీ తరువాయి..

ఈ ఏడాది 6900 కోట్లు మాత్రమే వచ్చిందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, బడ్జెట్ 8000 కోట్లు అంచనా వేశారని, ఇదేలా సాధ్యం అని హరీశ్ రావు ప్రశ్నించారు. అసెంబ్లీలో సుద్దపూస మాటలు మాట్లాడారని, వాస్తవంలో అన్ని పన్నుల పెంపు విధించారని చురకలంటించారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్పోర్ట్‌లో టాక్స్‌లు రద్దు చేశామని, పేదలకు సాయం చేశామని గుర్తు చేశారు. పేదలపై ఈ పన్నుల భారాన్ని ఈ ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాము పన్నులు తొలగిస్తే.. తమరు పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా మార్పు అని నిలదీశారు. ఆర్అండ్‌బి, పిఆర్‌లో అన్యూటి మోడల్‌లో రోడ్లు వేయాలని కుట్రలు చేస్తున్నారని, ప్రజలపై దొడ్డి దారిన భారం వేసి ఆ అప్పులు కడుతున్నాని, దీన్ని ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు హెచ్చరించారు. పండగలు వస్తే పాపం.. పండగకు ముందు వారం, పండగ తరువాత వారం ఆర్టీసీ ఛార్జీలు డబుల్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పంచడం బందు చేసి, పెంచడం షూరు చేసిందని, మద్యం ధరలు రెండు సార్లు పెంచారని చెప్పారు. ప్రతి గ్రామానికి మద్యం షాపులు తెరుస్తున్నారని, భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా రేపో మాపో పెంచుతారని జోస్యం చెప్పారు. పేదల రక్తమాంసాలు పీలుస్తారా అని ఢిల్లీకి డబ్బుల సంచులు మోయడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. తమ ఆర్ఆర్ టాక్స్ వల్ల రాష్ట్రంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ తగ్గిందని హరీశ్ విమర్శలు గుప్పించారు.

# ఏక్‌లాక్ కరోడ్ రూపియా

మొదటిపేజీ తరువాయి..

పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని... శుక్రవారం ప్రధా ని మోడి ఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికి ముం దుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్ ఘాట్ వద్దనివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నా రు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ.. ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు



మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండను న్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసు కెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు- చెప్పారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు. స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జిస్టీలో మార్పులు తెస్తామని అన్నారు. భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోడీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు వెల్లడించారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు. ఇందులో కొత్తతరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయని, వీటిని సామాన్యులకు దీపావళి కానుకగా ఇస్తామని మోడీ అన్నారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
EDITORIAL ఎడిటోరియల్
శనివారం
16- 08- 2025





## రాజ్‌భవన్‌లో జెండా ఎగరేసిన గవర్నర్

**హైదరాబాద్ :** రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి. జిల్లా కేంద్రాల్లో మంత్రులు జెండా ఎగురేసి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు. హైకోర్టులో చీఫ్ జస్టిస్ జెండా ఎగురేశారు.

# సంపాదకీయం

## ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!

క్లౌడ్ బరస్ట్ ..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. క్యుములోనింబస్ మేఘాలు ఉరుముఉరిమినట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఎపిలో ఈ క్యుములోనింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేర్ రెడ్డితో పాటు, అయన పరివారం మృత్యువాత పడింది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొట్టేస్తున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఎపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణపాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాలపాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘవిస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతాదేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచి పెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటు చేసుకుంది. వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20-25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస్తుతం కనపడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటుచేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపునకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం.

మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులు ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షం కురవడం కానీ, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటుచేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి,తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిధిలాలపైన ప్రస్తుత పట్టణం నిర్మాణమైంది. ధరాలీకి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదా నాలు, కొండలు, పాతకాలపు హిమాని నది శిధిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది. ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్లు అధికారిక నివేది వెల్లడించింది.

2021-24 మధ్య అటవీ ప్రాంతాల్లో 41 శాతం చెట్లను కోల్పోయినట్లు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రళయాలకు కారణమౌతోంది. అదే విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్స రాలుగా కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది. ఉమ్మడి ఎపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయేదారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికిమొన్న వరంగల్‌లో మరోమారు వర్షబీభత్సం సృష్టించింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు చెరువులను తలపి స్తున్నాయి. చెరువులను మాయం చేసిన పాపానికి ఇలా తయారయింది. ఇకపోతే మూసీ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది. పురానాపూల్ శ్మశాన వాటిక మునిగిపోయింది. రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఉమ్మడి ఎపిలో పలు ప్రాంతాలు మళ్లీ వరదలకు గురవుతున్నాయి. వివిధ జిల్లాల్లో చిన్నా పెద్దా జలపాతాలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న వరదలు, వానలు సకాలంలో కురవక పోవడం, క్లౌడ్ బరస్ట్‌లు అన్నీ కూడా ప్రకృతి విధ్వంసానికి నిదర్శనాలు. పాలకులు వీటిపట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావడం లేదు. అందుకే వీటి విధ్వంసానికి మనం బలవ్వాల్సిందే.

## బాపూ.. నా కొడుకు అమెరికా పోతాండు

మొదటిపేజీ తరువాయి..



తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న తర్వాత.. కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ బయలుదేరి వెళ్లనున్నారు.దమరోవైపు మాజీ సీఎం కేసీఆర్ పార్టీలోని కీలక నేతలను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు రావాలని ఆదేశించారు. దీంతో కేటీ-ఆర్, హరీష్ రావులతోపాటు- పలువురు కీలక నేతలు ఇప్పటికే ఎర్రవల్లికి పయనమయ్యారు. మరికొద్ది రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై చర్చించనున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నట్లు- తెలుస్తోంది. అలాగే అసెంబ్లీ సమావేశాలు, కాళేశ్వరం ప్రాజెక్ట రిపోర్ట్ తదితర అంశాలపై చర్చించే అవకాశమున్నట్లు- సమాచారం. బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏప్రిల్‌లో వరంగల్ వేదికగా ఆ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభ అనంతరం ఆ పార్టీ చీఫ్ కేసీఆర్‌కు ఆయన కుమార్తె కవిత లేఖ రాయడం.. ఆ లేఖ ఇటీ-వల బహిర్గతం కావడంతో.. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీలకు ఆయుధం దొరికినట్లు- అయింది. అంతేకాకుండా.. బీఆర్ఎస్ పార్టీలో లుకలుకలు ఈ లేఖ ద్వారా బహిర్గతమైనట్లు- అయింది. దీంతో కవితతో కేసీఆర్, కేటీ-ఆర్‌లు అంటీ-ముట్టనట్లు-గా వ్యవహరిస్తున్నారనే ప్రచారం సైతం సాగుతోంది. అలాంటి వేళ.. కవిత శుక్రవారం ఎర్రవల్లిలోని తన తండ్రి ఫామ్‌హౌస్‌కు చేరుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలు

### అభినందనలు తెలిపిన అమెరికా,రష్యా తదితర దేశాలు

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**



దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం ఎర్రకోట పరిసరాల్లో 11 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. 'నయా భారత్ ఇతివృత్తంతోఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా, సింగపూర్, మాల్దీవుల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. తమ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సగర్వంగా నిర్వహించుకుంటున్న భారత ప్రజలకు అమెరికా ప్రజల తరఫున విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్యమైన యూఎస్‌ల మధ్య చారిత్రాత్మక సంబంధం కొనసాగుతోందని పేర్కొన్నారు. భారత్, అమెరికా సంబంధాలు ఎంతో దృఢమైనవని, ఇరు దేశాలు మరింత శక్తివంతమైన ఒప్పందాలను చేసుకోవడం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. న్యూఢిల్లీ సామాజిక ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక ఇతర రంగాల్లో విజయాన్ని సాధిస్తూ.. వేగవంతంగా ముందుకు సాగుతోందని, ప్రపంచ వేదికపై తగిన గౌరవం పొందుతోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంతో చురుకుగా వ్యవహరిస్తోం దన్నారు. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాల్లో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటు-న్నామని వివరించారు. భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న స్నేహబంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటు-న్నట్టు- ఇజ్రాయెల్ ఎంబసీ ఒక ప్రకటనలో పేర్కొంది. మాల్దీవులకు న్యూఢిల్లీ ఎల్లప్పుడూ విశ్వసనీయ అభివృద్ధి భాగస్వామిగా ఉంటుందని, ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి సంబంధాలు మరింత ముందుకు వెళ్లాలని కాంక్షిస్తున్నట్టు- మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు ప్రకటించారు. భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్ ప్రకటించారు. ఈ వారం ప్రారంభంలో న్యూఢిల్లీతో జరిపిన చర్చలు ఇరు దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేశాయని , మరిన్ని దౌత్యసంబంధాల కోసం ఎదురు చూస్తున్నామని ప్రకటించారు.

## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

- మరో వందమందికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు



**శ్రీనగర్ :** జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండో రోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి.వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్‌వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డుమార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతో పాటు దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు- అధికారులు వెల్లడించారు.

## మాదాపూర్‌లో ఫెర్టిలిటీ సెంటర్ల గుట్టురట్టు

ఆంధ్రాకు చెందిన తల్లీకొడుకుల అరెస్ట్


**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

డాక్టర్ నమ్రత తరహాలోనే మరో ఆస్పత్రి గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఫెర్టిలిటీ- కేంద్రాల గుట్టు- రట్టయింది. మాదాపూర్‌లోని రెండు ఆస్పత్రుల్లో అక్రమంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు- పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే ఫెర్టిలిటీ-కేంద్రాలపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన నర్రెడ్డుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు- సమాచారం. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. లక్ష్మి రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.

## వార్ ఆపితేనే వాణిజ్యం

- ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపాలని రష్యాకు కండిషన్
- పుతిన్‌తో భేటీకి ముందు ట్రంప్ కీలక వ్యాఖ్యలు

**నేటి ప్రభాత సూర్య డెస్క్:**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్య క్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలాస్కా వేదికగా భేటీకాను న్నారు. సమావేశం కోసం ఎయిర్‌ఫోర్స్ వన్ విమా నంలో బయల్దేరే ముందు మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే వరకు రష్యాతో వ్యాపారాలు చేయబోమని స్పష్టం చేశారు. సమావేశానికి పుతిన్ కొంత మంది రష్యా వ్యాపారులను వెంటతీసుకొస్తున్నట్లు- తెలిసింది. వాళ్లు అమెరికాతో వ్యాపారం చేయాలని భావిస్తున్నారు.ఇది చాలా మంచి విషయం. అయితే, ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలికిన తర్వాతే వ్యాపారాల గురించి చర్చలుంటాయి.చర్చలు సాఫీగా సాగనిస్తే తప్పకుండా పురోగతి ఉంటు-ంది. లేదంటే చర్చలు తొందరగా ముగుస్తాయి. మేమిద్దరం చాలాకాలంగా రాజకీయాల్లో ఉన్నాం.ప్రస్తుతం దేశాధ్యక్షులుగా కొనసాగుతున్నాం. ఈ చర్చల ద్వారా కచ్చితంగా మంచి ఫలితాలు ఉంటాయని భావిస్తున్నా అని ట్రంప్ అన్నారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రస్తుతం మగడాన్‌లో స్థానిక ప్రభుత్వాధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మాస్కో నుంచి మగడాన్‌కి 8గంటలు విమానంలో ప్రయాణించాల్సి ఉంటుంది. అక్కడి నుంచి అలాస్కాకు మరో నాలుగు గంటల సమయం పడుతుంది. టైమ్ జోన్ వల్ల పుతిన్ రెండుసార్లు శుక్రవారంలోనే ఉండనున్నారు. ప్రస్తుతం మగడాన్‌లో శుక్రవారం సాయంత్రం 6 గంటలు అవుతుండగా.. అలాస్కాలో శుక్రవారం ఉదయం 7 గంటలు అవుతోంది. ట్రంప్, పుతిన్ భేటీపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మరోసారి స్పందించారు. 'ఇది యుద్ధాన్ని ముగించాల్సిన సమయం. దీనికి అవసరమైన చర్యలను రష్యా చేపడుతుందని భావిస్తున్నాం. అమెరికా మంచి విషయం చెబుతుందని ఆశిస్తున్నాం'అని జెలెన్‌స్కీ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు.

# హామీల అమలుతో పాటు సంక్షేమం

మొదటిపేజీ తరువాయి..

5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరుతుందన్నారు.ఆర్టిసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని ప్రకంటించారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామని, రైతు రుణమాఫీ పూర్తి చేశామని, రాజీవ్ ఆరోగ్యశ్రీని 5 నుంచి 10 లక్షాలకు పెంచుకున్నామని, అదనపు చికిత్సలు యాడ్ చేశామని, ధనవంతులకి పరిమితమైన సన్న బియ్యం ప్రతి ఒక్కరికి 6 కిలోల చెప్పిన దేశంలో తెలంగాణ మాత్రమే అందిస్తుందని కొనియాడారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, సన్నవడ్లకు 500 బోనస్ మద్దతు ధర కల్పిస్తున్నామని, ఈ నెలలో ఇదే జిల్లాలో ఉన్న నర్మేట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకుంటు-న్నామని, రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని పొన్నం సూచించారు. చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారన్నారు. సోలార్ బస్సులు, ఇందిరా క్యాంటీన్ లకు యజమానులుగా మహిళలు ఉండేలా ఆర్థిక వృద్ధి చెందేలా సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నామని, వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటేలా కార్యక్రమాలు చేపడుతున్నామని, గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే దిశగా పనులు వేగంగా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. జిల్లాను రోడ్లు, మౌలిక వసతులు అన్ని రంగాల్లో అగ్రగామిగా ముందుంచుతామని, వైద్య శాఖ తరుపున పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు ద్వారా చికిత్స అందిస్తున్నామని, హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ నిన్ననే తరగతులు ప్రారంభం చేసుకున్నామని, ఎఐ ద్వారా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య బోధన జరుగుతుందని పొన్నం వివరించారు. త్వరలో హుస్నాబాద్ కేంద్రంగా కబడ్డీ అకాడమీ తీసుకొస్తున్నామని, గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచుకోవడంతో పాటు- నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, మహిళా, శిశు సంక్షేమ శాఖల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సఖి కేంద్రాలు, చేనేత, జౌళి కేంద్రాలు చేనేతలకు ప్రభుత్వం అండగా ఉంటూ చేనేత వస్త్రాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని, పట్టణ పేదకరిక నిర్మూలన ద్వారా సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మండట కేంద్రాలలో ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఈత, 5 లక్షల తాటి మొక్కలు పెంచేలా చర్యలు తీసుకుంటు-న్నామని, గ్రామాల్లో ఎవెన్యూ ఎ÷-లాంటేషన్ కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు-చేయడంతో పాటు- ఎవరైనా మత్తు బానిస అవుతుంటే 1908 కి కాల్ చేయాలని పొన్నం సూచించారు. తెలంగాణ అన్ని రంగాల్లో ముందుండాలనే సంకల్పంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణ భవిష్యత్ బాగుండాలంటే ప్రతి తెలంగాణ బిడ్డ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, పోలీస్ కమిషనర్ అనురాధ, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జెండా వందనంతో పాటు సేవా కార్యక్రమాలు : పేపర్ శ్రీనివాస్

### గిరిజన తండాలో వెలుగులు నింపిన స్వాతంత్ర దినోత్సవం



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 15):** రాజకీయాలకతీతంగా ఎన్నో సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన షాద్‌నగర్ నియోజకవర్గ జనసేవకుడు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) మఫీషియల్ జర్నలిస్టు కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ అలియాస్ పేపర్ శ్రీను, స్వాతంత్ర దినోత్సవాన్ని సేవామూర్తిగా జరుపుకున్నారు. ఫరూక్‌నగర్ మండలంలోని బూరుగుగడ్డ తండాలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడంతో పాటు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించారు. అదేవిధంగా ఫరూక్‌నగర్, కొత్తూరు, కేశంపేట, కొందుర్గు మండలాల్లో వివిధ రూపాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మనసులు గెలుచుకున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో, పేదలకు తోడుగా నిలబడడంలో ఎల్లప్పుడూ ముందుండే పేపర్ శ్రీను, మరోసారి సేవా మార్గంలో అడుగులు వేయడం స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది.

## ప్రభుత్వ పాఠశాలకు 35,000 విలువైన మైక్ సెట్ అందజేసిన మాజీ ఎంపిటిసి పసుల మల్లేష్ యాదవ్

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 15):**





కేశంపేట మండలంలోని కొత్తపేట గ్రామ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మీటింగ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిరోజు ప్రార్థనల కోసం మైక్ సెట్ అవసరమని ఉపాధ్యాయులు గుర్తించారు. ఈ విషయాన్ని మాజీ ఎంపిటిసి పసుల మల్లేష్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, విద్యార్థుల సౌకర్యార్థం 35,000 రూ,,లు ఖర్చుతో నూతన మైక్ సెట్‌ను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ కమ్లికర్ నవీన్ కుమార్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, మాజీ సర్పంచ్ జగదీష్, మాజీ ఎంపిటిసి పసుల నరసింహ, మాజీ ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్ గౌడ్, వార్డు సభ్యులు కృష్ణ, పాలది శ్రీను, మామిడి యాదయ్య, బండారి దశరథ, అంజయ్య, నరసింహులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం - శిశువు మృతి పై బీజేపీ ఆగ్రహం



**మంచిర్యాల జిల్లా :నేటి ప్రభాతా సూర్య..బెల్లంపల్లి, ఆగస్టు 15:** బెల్లంపల్లిలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పేరుకు మాత్రమే ఉందని, కానీ ప్రజలకు తగిన విధంగా వైద్యసేవలు అందించడం లేదని భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఇటీవల చోటుచేసుకున్న ఒక విషాదకర సంఘటనలో, వైద్యుల నిర్లక్ష్యం కారణంగా కడుపులోనే శిశువు మృతి చెందిన ఘటన స్థానికంగా ఆందోళనకు కారణమైంది. మృత శిశువు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై, సరైన సమయంలో తగిన వైద్యం అందకపోవడమే ఈ విషాదానికి కారణమని ఆరోపించారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న బీజేపీ నాయకులు ఆసుపత్రికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ప్రజల ప్రాణాలతో ఆటలాడే విధంగా నిర్లక్ష్యం ప్రదర్శించడం అసహ్యాకరమైన విషయం. వైద్య సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని ఉద్దేశించి, బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల లోపాలను, సిబ్బంది కొరతను, పరికరాల సదుపాయాల లోపాన్ని తక్షణమే సరిచేసి, ప్రజలకు సమయానికి నాణ్యమైన వైద్యసేవలు అందేలా చూడాలని కోరారు. అలాగే, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కఠినమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలు కూడా ఈ సంఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆసుపత్రిలో శాశ్వత వైద్య సిబ్బంది నియామకం, అత్యవసర విభాగాల బలోపేతం కోసం ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## కేశంపేట్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 15):** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేశంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి త్రివర్ణ జెండా ఎగరవేసి జాతీయగీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిఐ నరహరి ఎస్సై రాజకుమార్ పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

### గుండ్రాతి బాలరాజ్ గౌడ్ తేనేటి విందు





**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్‌ఇంచార్జ్ (ఆగస్టు 15):** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో ఉదయం నుండి ప్రభుత్వ కార్యాలయాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కళాశాలలో గ్రంథాలయం, పోలీస్ స్టేషన్, యువజన సంఘాల, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మిత్ర బృందం మరియు వివిధ వ్యాపార సంస్థలలో మూడు రంగుల జెండా ముచ్చటగా ఎగరవేసి కాంగ్రెస్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి తాండ్ర విశాల, కృష్ణారెడ్డి, బాబర్ ఖాన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, అగ్గునూర్ విశ్వం అగ్గునూరు బస్వం, కట్ట వెంకటేష్ గౌడ్, తదితర నాయకులు గుండ్రాతి బాలరాజు గౌడ్, కమ్మదనం రోడ్డులో తన పార్టీ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ.. వేదిక ఏర్పాటు చేసి నాయకులకు కార్యకర్తలకు తేనేటి విందు భోజనం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనవిజయం సాధించాలని దశ- దిశ నిర్దేశిస్తూ సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది పార్టీ నాయకులుపాల్గొన్నారు .

## గంజాయి , మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు



**నేటి ప్రభాత సూర్య, ఆగస్టు 15 మంచిర్యాల జిల్లా:** బెల్లంపల్లి పట్టణం 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాల్‌టెక్స్ ప్రాంతంలో శుక్రవారం గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 2 టౌన్ ఎస్ఐ సి. హెచ్. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ గంజాయి సాగు, విక్రయం, రవాణా, వినియోగం వంటి వాటిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాలు జీవితానికి శత్రువులని, వాటి వాడకం యువతరాన్ని చెడు మార్గంలో నడిపిస్తూ భవిష్యత్తును నాశనం చేస్తున్నదని తెలిపారు. మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదకర అలవాటు అని, వాటిని దూరం పెట్టి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 2 టౌన్ పోలీస్ సిబ్బంది మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య, ఆగస్టు 15:** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్, ఏరియా సేవ అధ్యక్షురాలు స్వరూప రాణి దేవేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదటగా జాతీయ పతాకావిష్కరణ చేసి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ముఖ్య అతిథులు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారతదేశం నేడు ప్రపంచ దేశాలలో ప్రతిష్టాత్మక స్థానాన్ని సంపాదించిందని పేర్కొన్నారు. అలాగే సింగరేణి సంస్థ ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి స్థిరత్వంతో ముందుకు సాగుతోందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత గత 11 ఏళ్లలో దేశంలోని ఇతర బొగ్గు కంపెనీల కంటే మిన్నగా వృద్ధి సాధించి, మహారత్న కంపెనీలకు సమానంగా నిలుస్తోందని అన్నారు.

**మందమర్రి ఏరియా ఉత్పత్తి వివరాలు**

జి. దేవేందర్ మాట్లాడుతూ, 2024-25 ఆర్థిక సంవత్సరానికి 34.60 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించగా, 27.11 లక్షల టన్నులు సాధించి సుమారు 78% ఫలితాన్ని సాధించామని తెలిపారు.
2025-26 ఆర్థిక సంవత్సరానికి 27.80 లక్షల టన్నుల లక్ష్యం ఉండగా, ఏప్రిల్ 1 నుండి ఆగస్టు 13, 2025 వరకు 9.62 లక్షల టన్నుల లక్ష్యంలో 6.11 లక్షల టన్నులు సాధించి 64% ఉత్పత్తి శాతం నమోదు చేశామని వివరించారు.
కేకే ఓసీలో ఇదే కాలంలో 102% ఉత్పత్తి శాతం సాధించగా, కె.కె. ఓ.సి.లో 59% శాతం సాధించి నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సర ప్రారంభంలో మార్కెట్ అనుకూలంగా లేకపోయినా, అంతర్జాతీయ మార్కెట్‌లో బొగ్గు ధరలు పెరగడం సానుకూల పరిణామమని, సింగరేణి బొగ్గుకు డిమాండ్ పెరిగిందని పేర్కొన్నారు.

**ఉత్తమ ఉద్యోగులకు సన్మానం**

ఈ వేడుకలో ఏరియాలోని 11 మంది ఉత్తమ ఉద్యోగులను ప్రశంసా పత్రాలు, బహుమతులతో సన్మానించారు. అనంతరం సింగరేణి హైస్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందర్నీ అలరించారు. డ్యూటీ నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించి సింగరేణి మాత పురోభివృద్ధికి ప్రతీ ఉద్యోగి తన వంతు కృషి చేయాలని, మందమర్రి ఏరియాను లాభాల దిశగా నడిపించాలని జి. దేవేందర్ పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో పాల్గొన్న వారు
ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. టు జి.ఎం. విజయ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఎస్.కె. గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షుడు రమేష్, సివిల్ ఎఫ్.ఈ. రాము, సీనియర్ పి.ఓ. శంకర్, జి.ఎం. కార్యాలయ సీనియర్ అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



### ముఖ్య అతిథిగా పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

### షాద్ నగర్ గ్రేడ్ 1 గ్రంథాలయం లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు.. అటెండర్ కు సైకిల్ ప్రెజెంటేషన

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్‌ఇంచార్జ్ (ఆగస్టు 15):** షాదనగర్ పట్టణంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు నేలకొరిగి, తమ ప్రాణాలను తృచ్ఛ ప్రాయంగా వదిలిపెట్టి, మనందరికీ స్వేచ్ఛ వాయువులు ప్రసాదించిన ఈ శుభదినమే మన స్వాతంత్ర దినోత్సవం. దేశమంతటా ఘనంగా జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల శుభ తరుణంలో పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి హాజరయ్యారు అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో అత్యుత్తమ సేవలు అందించిన 5గురికి ఉత్తమ సేవకు గాను 5000 రూపాయల బహుమతి ప్రధానం చేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌల పల్లి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సునీత, వివిధ రాజకీయ పార్టీల నేతలు, మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ కృష్ణారెడ్డి, అందె బాబయ్య, గోపాల్ గుప్తా, కొంకల చెన్నయ్య, అగ్గునూరు బస్వం విశ్వం, వన్నాడా ప్రకాష్ గౌడ్, మసూద్ ఖాన్, గడ్డం శ్రీనివాస్ యాదవ్ , మాజీ కౌన్సిలర్ శ్రావణి, సరిత యాదగిరి యాదవ్, మున్సిపల్ కమిషనర్ సునీత, మురళీమోహన్, జిటి శ్రీనివాస్, ఆలోన్ పల్లి శ్రీనివాస్ గౌడ్, వాసు, మనీష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.
గ్రేడ్ 1 గ్రంథాలయం కమిటీ ఆధ్వర్యంలో గ్రంథాలయ స్వతంత్ర దినోత్సవ వేడుకలు మూడు రంగుల జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ టెంకాయ కొట్టి, గ్రంథాలయ చైర్మన్ కొప్పుల మదన్ మోహన్ రెడ్డి గారిని జెండా ఎగరేయమని ఆదేశించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు, తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కొప్పుల మదన్మోహన్ రెడ్డి , వైస్ చైర్మన్ నక్క బాలరాజ్ వీరేశం, ప్రధాన కార్యదర్శి క్యాసెట్ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ జూపల్లి చంద్రశేఖర్ ఆర్గనైజర్, మరియు మీడియా సెక్రెటరీ అల్వాల దర్శన్ గౌడ్ జెయింట్ ట్రెజరర్ కత్తి చంద్రశేఖరప్ప డైరెక్టర్స్ శ్రీకాంత్, అక్రమ్, ఫయాజ్ రాజేష్ తూం కృష్ణారెడ్డి చీపిరి శివరామన్ యాదవ్ ఆలోనపల్లి రాజు గౌడ్ జట్టు అనిల్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్, ఆనంద్‌నగర్ కాలనీలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 15):** స్వతంత్ర దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆనంద్‌నగర్ కాలనీ పార్కులో మూడు రంగుల జాతీయ జెండాను కాలనీ అధ్యక్షుడు డి .లింగం యాదవ్, ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి జాతీయగీతం ఆలపించిన విద్యార్థులు వేషధారణతో చూడముచ్చటగా పలువురిని ఆకర్షించారు. మిఠాయిలు పంచారు. కాలనీ యువకులు పెద్దలు ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు .

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న నేస్తం - అమ్మ ఆదర్శం యూత్ ఉదారత



**మంచిర్యాల, ఆగస్టు 15 (నేటి ప్రభాత సూర్య):** సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే అమ్మ ఆదర్శం యూత్ మంచిర్యాల మళ్లీ ఒకసారి తమ సేవాస్ఫూర్తిని చాటుకున్నారు. రామన్ కాలనీలో నివసించే సునార్కర్ మల్లేష్ కొన్ని రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, నడవలేని స్థితిలో చిక్కుకుపోయారు. తన పరిస్థితిని తెలియజేస్తూ మల్లేష్, అమ్మ ఆదర్శం యూత్ సంస్థను సంప్రదించారు. విషయాన్ని తెలుసుకున్న సంస్థ సభ్యులు, దాతల సహకారంతో వెంటనే స్పందించారు. వైద్యం కోసం అవసరమైన ₹9,000 మొత్తాన్ని సేకరించి, సంస్థ వ్యవస్థాపకుడు బండారి రవికుమార్ చేతుల మీదుగా మల్లేష్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బండారి రవికుమార్ మాట్లాడుతూ, "ఆపదలో ఉన్న వారికి తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత. మన చేతనైన సహాయం చేస్తే అనేక ప్రాణాలు కాపాడవచ్చు" అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పెరుగు వెంకటేష్, ఎనగందుల రజనీకాంత్, బోర్లకుంట వేణు, పెండం రాజేష్, గయాజ్, శ్రీశాంత్, అఖిల్, జోర్రిగల రవి.మంతెన పాలుగోన్నారు. అలాగే ఈ సహాయానికి తోడ్పడిన దాతలు చంద్రశేఖర్, ఆకుల సందీప్, మద్ది రాయమల్లు, బోర్లకుంట వేణు, నూనె సదానందం, పెండం రాజేష్‌లకు సంస్థ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ ఆదర్శం యూత్ ఈ చర్య మానవతా విలువలకు నిదర్శనమని, అవసరంలో ఉన్నవారికి ఇది గొప్ప ఆదరణగా నిలిచిందని స్థానికులు అభినందించారు.

## ఎర్ర చెరువును కాపాడాలని కిసాన్ మోర్చా నేతలు డిమాండ్



**మంచిర్యాల జిల్లా, ఆగస్టు 15 నేటి ప్రభాత సూర్య** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పరిధిలోని ఎర్ర చెరువు భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ కిసాన్ మోర్చా, సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు గురువారం చెరువు పరిసరాలను సందర్శించారు. చెరువు కింద ఉన్న భూములకు సాగునీరు అందించడంతో పాటు, స్థానిక మత్స్యకారులకు చేపల పెంపకం ద్వారా జీవనోపాధి కల్పించడంలో ఈ చెరువు కీలక పాత్ర పోషిస్తోందని వారు గుర్తుచేశారు. అదేవిధంగా, చెరువు చుట్టుపక్కల పెరిగిన తాటి చెట్లు గీతా కార్మికులకు సీజనల్ ఉపాధి కల్పిస్తున్నాయని, అయితే ఇటీవల కొంతమంది కూకట్వేళ్లతో ఈ తాటి చెట్లను తొలగించారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్య వల్ల స్థానికుల జీవనాధారానికి భంగం కలిగే అవకాశం ఉందని హెచ్చరించారు. నాయకులు మాట్లాడుతూ, "ఎర్ర చెరువు కేవలం నీటి వనరే కాదు, ఇది స్థానిక వ్యవసాయం, చేపల పెంపకం, తాటి ఉత్పత్తుల ఆధారంగా వందలాది కుటుంబాలకు ఉపాధి కల్పించే ఆర్థిక మూలాధారం. ఇలాంటి ప్రాముఖ్యమైన వనరును రియల్ ఎస్టేట్ కబ్జాలకు బలికాకుండా ప్రభుత్వం రక్షించాలి" అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులు కూడా చెరువును కాపాడే చర్యలకు మద్దతు తెలుపుతూ, అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు









త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు వేం .నరేందర్‌రెడ్డి

ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు



















**రంగారెడ్డి-నేటి ప్రభాత సూర్య:**
79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్‌లో శుక్రవారం జరిగాయి.జి ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయపతాకాన్ని ఆవిష్క రించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరిం చిన గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవ హారాలు) వేం నరేం దర్‌రెడ్డి పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.గ్రామాణాభివృద్ధి, అటవీ శాఖ, హౌసింగ్, సంక్షేమ శాఖలు, సివిల్ సప్లయ్, వైద్యఆరోగ్య శాఖ, విద్యాశాఖ, అగ్నిమాపక, ఐసిడిసి శాఖలకు సంబంధించి శకటాలు తిలకించిన అనంతరం పరిశ్రమలు, గ్రామాణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవన, పౌర సరఫరాలు, విద్యుత్‌హొశాఖలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సి.వెంకటేశం, కార్యాలయ సిబ్బంది అబ్దుల్ అజీజ్ (టైపిస్ట్), లియాకత్ అలీ (ఆఫీసు సబార్డినేట్),హొఇతర జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పదవ తరగతి, ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కె.జి.బి.వి. స్కూల్ ఆమన్ గల్, మోడల్ స్కూల్ మహేశ్వరం, ఎ.వి.న్ ఇంటర్నేషనల్ స్కూల్, హయాత్ నగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాదర్ గుల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథితో పాటు అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి, రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్,హొరోడ్డు రవాణా సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి,టీయూఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి,హొజిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి,హొమధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెయింట్ గ్రీ గోరియస్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం






**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 15):**
మండల పరిధిలో తక్కల్లపల్లి తండ సమీపంలో సాగర్ హైవే రోడ్డులో సెయింట్ గ్రీ గోరియస్ పబ్లిక్ స్కూల్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఆంటోనీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గురువారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొంతమంది జాతీయ నాయకుల త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్రం అని అన్నారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ థామస్ కుట్టి రంభన్, యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై ఉయ్యాల మధు, వైస్ ప్రిన్సిపాల్ అలెగ్జాండర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



**యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 15):**
యాచారం మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా 79వావ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని యాచారం ఎంపీడీవో రాధా రాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే క్రమంలో యాచారం తహసిల్దార్ అయ్యప్ప జాతీయ జెండాను ఆవిష్కరించారు. గురువారం ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ శైలజ, ఎంపీ ఓ శ్రీలత, ఆర్ ఐ రామకృష్ణ, మురళి, ఏపీఎం ఏ రవీందర్, ఏపీవో లింగయ్య, ఈసీ శివ శంకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు గోపాల్, కృష్ణ సీసీలు రాజు, దార గణేష్, గడ్డం అశోక్, కట్టెల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## చింతపట్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


**యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 15):**
మండల పరిధిలో చింతపట్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, గ్రామపంచాయతీ సెక్రటరీ రవి కుమార్ రెడ్డి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. శుక్రవారం తధానంతరం.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెండ్యాల చంద్రయ్య, మాజీ ఎంపిటిసి మహమ్మద్ ఇబ్రహీం, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పెండ్యాల యాదగిరి, సిపిఎం గ్రామ సెక్రెటరీ సిహెచ్ సత్యం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లిక్కి సుధాకర్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కందుకూర్ కుమార్, సిబ్బంది దానయ్య, ఆశా వర్కర్ రమాదేవి, వి బి కే జ్యోతి, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## చింతపట్లలో పదిలో సత్తా చాటిన విద్యార్థులకు నగదు అందజేత

**- జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత అనుద్రా రెడ్డి**

**- సుమారు 15 సం. నుండి -విద్యార్థులను ఉత్తేజపరచడం**



**యాచారం నేటి ప్రభాత సూర్య( ఆగస్టు 15):**
మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, ప్రధానోపాధ్యాయులు శోభ రాణి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. శుక్రవారం అనంతరం... విద్యార్థుల చేత సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ పాఠశాలలో కీర్తిశేషులు లిక్కి తారకమ్మ జ్ఞాపకార్థంగా, పది ఫలితాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు సుమారు 15 సం. నుండి ఆమె కుమారుడైన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లిక్కి అనుద్రారెడ్డి 2 వేలు, చొప్పున నగదు అందించారు. ఈ ప్రోత్సకాలు విద్యార్థులకు ఎంతో ఉత్సాహాన్ని ఉత్తేజపరుస్తాయని అన్నారు. విద్యార్థులు పై చదువులు బాగా చదివి ఉన్నతమైన ఉద్యోగాలను సాధించాలని వారు ఆశీర్వదించారు. అనుద్రారెడ్డిని పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. విద్యార్థులను, గ్రామ పెద్దలు, యువకులు ప్రోత్సహించాలని ప్రధానోపాధ్యాయులు శోభారాణి కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, పెండ్యాల చంద్రయ్య, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పెండ్యాల బిక్షపతి, మహమ్మద్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## 2వ వార్డ్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ



మందమర్రి:నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 15::
భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మందమర్రి పట్టణంలో దేశభక్తి వాతావరణంలో ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని 2వ వార్డ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేంద్రర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం మనకు మహనీయుల త్యాగ ఫలమని, ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ పతాకం పట్ల గౌరవం, దేశ సేవ పట్ల కట్టుబాటు ప్రతి భారతీయుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొతకు సుదర్శన్, సట్ల సంతోష్, బండి శంకర్, వన్నం నర్సయ్య, మంద తిరుమల్ రెడ్డి, ఎర్ర రాజు, వీరయ్య, డి. రాజేష్, మాయ తిరుపతి, డి. సూరజ్, సాలిగంటి జీవన్, చిప్పకుర్తి శశి, సోతుకు ఉదయ్, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ పతాకా విష్కరణ అనంతరం దేశభక్తినినాదాలు,సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించారు.

## మంచిర్యాల కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆహార పదార్థాల ప్రదర్శన





మంచిర్యాల జిల్లా నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 15:
కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 15) సందర్భంగా ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు, ఆంగన్వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు. కూరగాయలు, పండ్లు, పచ్చి కూరలు, స్నాక్స్, పిండి వంటకాలు, సేంద్రీయ ఆహార పదార్థాలు వంటి అనేక రకాల వస్తువులను అందంగా అలంకరించి స్టాళ్లలో ఉంచి ప్రదర్శించారు. స్థానికంగా పండించిన పంటలతో తయారు చేసిన పదార్థాలకు మంచి ఆదరణ లభించింది. కలెక్టర్ గారు ప్రదర్శనను సందర్శించి, స్టాళ్లలో ఉంచిన వస్తువుల గురించి ఆరా తీశారు. మహిళల ఉత్పత్తి సామర్థ్యం, సృజనాత్మకతను ప్రశంసించారు. ఈ తరహా ప్రదర్శనలు గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు.

## తలారి మల్లేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీలం శ్రీకాంత్

**శాలువ తో ఘనంగా సన్మానం**

**భవిష్యత్తులో మంచి పదవిలో ఉండాలని ఆశీర్వాదం**




యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 15):
గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తలారి మల్లేష్ కు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు నీలం శ్రీకాంత్ ఆధ్వర్యంలో జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు కాకి నరసింహ, ఫ్యూచర్ సిటీ బేకర్ కంచ మాజీ డిప్యూటీ సర్పంచ్ జరుకుల రూప్ల నాయక్, ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, కేకు కట్ చేసి, శాల్వతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో ముదిరాజ్ సంఘం తరపున రాష్ట్ర ప్రభుత్వంలో కీలకమైన పదవులు చేపట్టాలని ఆ సంఘం నాయకులు ఆశీర్వదించారు. భవిష్యత్తులో వెనుకబడిన ముదిరాజు సంఘానికి, తన వంతుగా కృషి చేయాలని జన్మదిన వేడుకల్లో వారు మాట్లాడారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని తీసుకోవాలని ముదురాజ్ సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 15)
79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు లను పురస్కరించుకొని చింతపల్లి మండల కేంద్రంలో ని స్థానిక ప్రెస్ క్లబ్ రిపోర్టర్ అసోసియేషన్ శుక్రవారం ఆధ్వర్యంలో ఘనంగా త్రివర్ణ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతపల్లి ప్రెస్ రిపోర్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల వెంకటేశ్వర్లు జండా ఆవిష్కరణ చేశారు. మండల కేంద్రంలోనిస్థానిక బిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, అంగన్వాడి విద్యార్థులు ప్రెస్ క్లబ్ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు,ఈ కార్యక్రమంలో ఎస్సై ముత్యాల రామ్మూర్తి , బిజెపి జిల్లా కార్యదర్శి చెన్న మోని రాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర వెంకటయ్య శ్రీనివాస్,ప్రెస్ రిపోర్టర్ అసోసియేషన్ కమిటీ గౌరవ అధ్యక్షులు వనమాల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పసునూరు వెంకటేష్, ఉపాధ్యక్షులు జెల్లా నరసింహ్మా గౌడ్, జనరల్ సెక్రెటరీ కొలుకుల పల్లి కొండల్, సహాయ కార్యదర్శి మోగుతాళ్ల శేఖర్, జోగు వెంకటేష్, అశోక్, వీరితో పాటు కమిటీ సభ్యులు పాత్రికేయ మిత్రులు,చింతపల్లి బీసీ కాలనీ ప్రధానోపాధ్యారాలు వై.శ్రీదేవి,రాధా రాణి, విశ్వనాథం, అంగన్వాడి టీచర్ జల్లా పద్మ,గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య.ఆగస్టు 15:
మందమర్రి ప్రెస్ క్లబ్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ ప్రాంగణం దేశభక్తి వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ "మన దేశానికి స్వాతంత్ర్యం రావడం వెనుక అనేకమంది వీరుల త్యాగం, పోరాటం, కష్టసాధ్యమైన ప్రయాణం ఉంది. బ్రిటిష్ ప్రభుత్వాన్ని వణికించిన నెటాజీ సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, భగత్ సింగ్, సర్దార్ వల్లభభాయి పటేల్, బాల గంగాధర్ తిలక్, చంద్‌శేఖర్ ఆజాద్, రామప్రసాద్ బిస్మిల్, మంగల పాండే, రాజ గురు, సుఖ్‌దేవ్, అన్నీ బసంత్, అరుణా ఆసఫ్ అలీ, సరోజినీ నాయుడు, ఉషా మెహతా, అలాగే తెలంగాణలో కమ్రేడ్ రాజభూషణం, దేవులపల్లి వెంకటేశ్వర్ రావు, గొల్లా గోపాల్ రావు వంటి మరెందరో విప్లవకారులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి ఈ స్వాతంత్ర్యాన్ని సాధించారు" అని పేర్కొన్నారు. అధ్యక్షుడు మరింతగా మాట్లాడుతూ, "ఆ త్యాగాల ఫలితమే మనం ఈ రోజు స్వేచ్ఛాయుత గాలి పీలుస్తున్నాం. స్వాతంత్ర్యం అనేది కేవలం గతపు స్మరణ మాత్రమే కాదు, భవిష్యత్తు తరాలకు బాధ్యత. మనమంతా దేశాభివృద్ధి, ఐక్యత కోసం శ్రమించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు, పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పిల్లలకు జాతీయ జెండా రంగుల త్రివర్ణ రిబ్బన్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. దేశభక్తి గీతాలతో కార్యక్రమం మరింత హృద్యంగా మారింది.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలమర్చుకోవాలి

**శ్రీ జగదాంబ మాత,సేవలాల్ మహారాజ్ ఆశీస్సులు ప్రతీ ఒక్కరిపై ఉండాలి.**

**శ్రీ జగదాంబమాత, సద్గురు సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ పూజలో పాల్గొన్న. బి ఆర్ ఎస్ నాయకులు రవీంద్ర కుమార్, కే.వి.ఆర్.**



చింతపల్లి, నేటిప్రభాత సూర్య (ఆగస్టు15)
ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలమర్చుకోవాలని అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డిలు అన్నారు, శుక్రవారం చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంతపూరి తండలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ జగదాంబ మాత, సద్గురు సంత్ సేవలాల్ మహారాజ్ ఆలాయ ఆలయ శంకుస్థాపన మహోత్సవం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కంకణాల వెంక రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ జగదాంబ మాత,సేవలాల్ మహారాజ్, అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వారు తెలిపారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ప్రతి ఒక్కరూ మనశ్శాంతి తో ఉండాలంటే దైవచింతన ఎంతో ముఖ్యమన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హరినాయక్, బిఆర్ఎస్ పార్టీ , జిల్లా నాయకులు, అండే కార్ అశోక్, కురుమేడు మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, పడకండి శేఖర్ గౌడ్, ప్రశాంత్ పూరి మాజీ సర్పంచ్ జగన్ నాయక్, గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బిజెపి మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్**

యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 15):
యాచారం మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను బిజెపి మండల అధ్యక్షుడు జరుపల విజయ్ నాయక్ ఆవిష్కరించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణాలర్పించిన జాతీయ నాయకులను గుర్తుచేసుకున్నారు. కోట్లాది మంది త్యాగాలతో స్వాతంత్రం సాధించుకున్న రోజు అని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, గోగికర్ రమేష్, గొల్లపల్లి జంగయ్య గౌడ్, రాయి కంటి విజయ్ కుమార్, పాండురంగారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, రవీందర్ గుప్తా, సంతోష్ గుప్తా, రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ పల్లపు నరేష్, మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, విష్ణు రెడ్డి, సత్యావత్ గణేష్, కొండాపురం నాగరాజు, సందీప్ రెడ్డి, పల్లపు రవీందర్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసగుప్త**



యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 15):
యాచారం మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వీరబొమ్మల శ్రీనివాస గుప్తా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భాస్కర్, విషం శెట్టి సంతోష్ గుప్తా, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన కేతావత్ బీల్యా నాయక్





చింతపల్లి- నేటి ప్రభాత సూర్య(ఆగస్టు 15)
చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంతపూరి తండలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ జగదాంబ మాత, సద్గురు శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ ఆలాయ నిర్మాణంలో బాగంగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులు భూమి పూజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్ద ఎత్తున నిర్మించబోయే ఈ ఆలయానికి అందరి సహాయ సహకారాలు అందించాలని, ఆ జగదాంబ మాత, సేవలాల్ మహారాజ్ ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని బిల్యా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక హెూమం నిర్వహించారు. ఈ ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు, స్వామి వారి భక్తులు,పుర ప్రముఖులు, వివిధ హెూదాల నాయకులు , ఉన్న నాయకులు, తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చింతపల్లి చౌరస్తాలో ప్రతిరోజు జాతీయ గీతాలాపన



చింతపల్లి- నేటి దినపత్రిక ఆగస్టు 15
చింతపల్లి చౌరస్తాలో ప్రతిరోజు జాతీయ గీతాలాపన ఉంటుందని చింతపల్లి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వందనపు. ఆంజనేయులు, కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ దాతల సహకారంతో ఇది ఏర్పాటు చేసినట్లు, అదేవిధంగా ప్రతిరోజు ఉదయం 9గంటల10 నిమిషాలకు అంబేద్కర్ మరియు గాంధీ చౌరస్తాలో ఈ కార్యక్రమం ఉంటుందని అధికారులు ప్రజా ప్రతినిధులు విలేకరులు గ్రామ పెద్దలు పోలీస్ వాళ్లు ఈ కార్యక్రమానికి అందరు సహకరించాలని ఆయన కోరారు. ఆగస్టు 15 సందర్భంగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. చింతపల్లి ఎస్సై ముత్యాల. రామ్మూర్తి, గ్రామ పెద్దలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు , వివిధ గ్రామాల ప్రజ పాల్గొన్నారు.



రెండవ శిరిడిగా పేరుపొందిన చింతపల్లి సాయిసన్నిధిలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరుపుకొనే "లక్ష గాజుల పూజా కార్యక్రమం" ఈ సంవత్సరం నాలుగవ శుక్రవారం తేదీ: 15.08.2025 రోజున ఉదయం 10 గంటల నుండి " శ్రీ సౌభాగ్యలక్ష్మీ మహెూత్సవ సమాహ్వానం" "సుహాసినీ పూజ" సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు శ్రీ మెళ్ళూరి నవీన్ శర్మ (శ్రీ రేణుకా రాజరాజేశ్వరీ పీఠం) ఆధ్వర్యంలో కన్నులపండుగగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.
చింతపల్లి- నేటి ప్రభాత సూర్య ఆగస్టు 15

## పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు



చింతపల్లి-నేటి ప్రభాతసూర్య, (ఆగస్టు 15)
పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్టయిన సంఘటన చింతపల్లి మండలం వింజమూరు గ్రామ శివారులో చోటుచేసుకుంది. 15 తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో పక్కా సమాచారం మేరకు వింజమూరు గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు చింతపల్లి ఎస్సై తన సిబ్బందితో కలసి రైడ్ చేసి నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. ఇద్దరు వ్యక్తులు పారిపోయారు. నలుగురు వద్ద నుండి మూడు మోటార్ సైకిల్లు, ఐదు సెల్ ఫోన్లు, 2500 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
SPORTS స్పోర్ట్స్



## ధోనీపై కోపంతో ముందే రిటైర్మెంట్ ప్రకటించాలనుకున్నా : సెహ్వాగ్

విధ్వంసకర బ్యాట్స్‌మన్‌గా వీరేంద్ర సెహ్వాగ్ ఫేమస్. అతనికి బౌలింగ్ చేయాలంటనే మ్యాచ్ ముందు మంచి బౌలర్లు వణికిపోయేవారు. ఎందుకంటే అతను తన వికెట్‌ను సైతం పట్టించుకోకుండా మొదటి బంతి నుంచే భారీ షాట్లు కొట్టడానికి ప్రయత్నించేవాడు. అయితే చాలా సంవత్సరాల తర్వాత సెహ్వాగ్ ఓ ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకున్నాడు. గతంలో ఎంఎస్ ధోని తనను జట్టు నుండి తీసేసినప్పుడు రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్నానని షాకింగ్ విషయాన్ని వెల్లడించాడు. సచిన్ టెండూల్కర్ సలహాతో తాను ఎలా కం బ్యాక్ చేశాడో మాజీ బ్యాటర్ వివరించాడు. “2007-08లో ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్ తొలి 3 మ్యాచ్‌ల తర్వాత, ఎంఎస్ ధోని నన్ను జట్టు నుండి తప్పించాడు. ఆ తర్వాత కొంతకాలం నాకు భారత జట్టులో స్థానం దొరకలేదు. అప్పుడు నేను ప్లేయింగ్ 11 లోకి రాకపోతే, వన్డే క్రికెట్ ఆడకూడదని నిర్ణయం తీసుకున్నాను’ అని తెలిపాడు.



## సంపదలో అంబానీతో టీమిండియా క్రికెటర్ పోటీ




విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ క్రికెట్ ప్రపంచంలో కీలక పేర్లు. తమ ఆట ఆధారంగా ఎంతో డబ్బు సంపాదించారు. నికర విలువ పరంగా వీరు అగ్రశ్రేణి క్రికెటర్ల జాబితాలో ఉన్నారు. అయితే, వీళ్లను మించి ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన క్రికెటర్ల జాబితాలో చేరిన 28 ఏళ్ల భారతీయ ఆటగాడి గురించి మీకు తెలుసా? సంపాదన పరంగా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కంటే చాలా ముందున్న వ్యక్తి గురించి తెలుసుకుంటే కచ్చితంగా షాక్ అవుతారు. నికర విలువ పరంగా, ఈ ఇద్దరు ఆటగాళ్ళు ఎక్కడా కనిపించరు. ఇప్పుడు చెప్పబోయే వ్యక్తి భారతదేశానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీకి గట్టి పోటీని ఇస్తున్నారని నేరుగా చెప్పవచ్చు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్ ద్వారా ఎంతో డబ్బు సంపాదించారు. ఇది మాత్రమే కాదు వీరు ప్రకటనలు, ప్రమోషన్ల ద్వారా కూడా చాలా డబ్బు సంపాదిస్తున్నారు. నివేదికల ప్రకారం, విరాట్ కోహ్లీ మొత్తం నికర విలువ దాదాపు రూ. 1050 కోట్లు కాగా, రోహిత్ శర్మ నికర విలువ దాదాపు రూ. 214 కోట్లు. కానీ, 28 ఏళ్ల భారతీయ ఆటగాడు నికర విలువ పరంగా చాలా ముందున్నాడు. ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా కుమారుడు ఆర్యమాన్ బిర్లా గురించి చాలా తక్కువ మంది క్రికెట్ ప్రేమికులకు తెలుసు. ఆయన జులై 9, 1997న మహారాష్ట్రలోని ముంబైలో జన్మించాడు. అయితే, ఆర్యమాన్ బిర్లా క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇక మనీ గురించి మాట్లాడుకుంటే, ఆయన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల కంటే మాత్రమే కాకుండా సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోనీల కంటే కూడా చాలా ముందున్నాడు. ఇక ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన క్రికెటర్లలో ఆయన మొదటి స్థానంలో ఉన్నాడు. ఆర్యమన్ బిర్లా మొత్తం సంపద 70,000 కోట్లు. 15 సంవత్సరాలుగా క్రికెట్ ఆడుతున్న కోహ్లీ (1050 కోట్లు), రోహిత్ (214 కోట్లు) ఎక్కడ ఉన్నారో మీరే ఊహించుకోండి. కాగా, ఆర్యమాన్ బిర్లా తన క్రికెట్ కెరీర్‌లో లోతైన ముద్ర వేయలేకపోయాడు. ఆర్యమాన్ బిర్లా 2022 సంవత్సరంలో క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాలని నిర్ణయించుకున్నాడు. 22 సంవత్సరాల వయస్సులో క్రికెట్ నుంచి రిటైర్ కావడం ద్వారా అందరినీ ఆశ్చర్యపరిచాడు. నికర విలువ పరంగా విరాట్ కోహ్లీ కంటే ధనవంతుడైన ఆర్యమాన్ బిర్లా, మధ్యప్రదేశ్ దేశవాళీ క్రికెట్‌లో భాగంగా ఉన్నాడు. ఈ జట్టు తరపున అతను ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 9 మ్యాచ్‌లు ఆడాడు. 16 ఇన్నింగ్స్‌లలో 414 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతని బ్యాట్ నుంచి 1 సెంచరీ, 1 హాఫ్ సెంచరీ కనిపించాయి. లిస్ట్ గురించి చెప్పాలంటే, అతను 4 మ్యాచ్‌లలో 3 ఇన్నింగ్స్‌లలో 36 పరుగులు చేశాడు. అదే సమయంలో, అతను 2018లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మొదటి సీజన్ విజేత రాజస్థాన్ రాయల్స్‌లో భాగమయ్యాడు. రాజస్థాన్ రాయల్స్ ఆర్యమాన్ బిర్లాను రూ. 30 లక్షలకు కొనుగోలు చేసింది. కానీ, ఈ కాలంలో అతనికి ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. అటువంటి పరిస్థితిలో, అరంగేట్రం చేయాలనే అతని కల నెరవేరలేదు.

## ధోనీ వల్లే నా కెరీర్ నాశనం

### మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కారణంగానే తన కెరీర్ నాశనమైందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. మెరుగైన ప్రదర్శన చేసినా జట్టు నుంచి తప్పించాడని ఆరోపించాడు. జట్టులో ప్రధాన పేసర్‌గా.. పేస్ ఆల్‌రౌండర్‌గా వెలుగొందిన ఇర్ఫాన్ పఠాన్ 2009లో ఉన్నట్టుండి జట్టుకు దూరమయ్యాడు. భారత్ తరపున చివరి మ్యాచ్‌ను ఇర్ఫాన్ పఠాన్ 2012 అక్టోబర్‌లో ఆడాడు. ఆ తర్వాత మళ్లీ జట్టులోకి రాలేకపోయిన అతను.. 2020లో రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇర్ఫాన్ పఠాన్ తన కెరీర్‌కు సంబంధించి సంచలన విషయాలను వెల్లడించాడు. ధోనీ కారణంగానే భారత జట్టులో చోటు దక్కలేదని అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్ పరోక్షంగా చెప్పాడని తెలిపాడు. కెప్టెన్‌గా తుది జట్టును ఎంచుకునే హక్కు ధోనీకి ఉందని, అతన్ని తాను తప్పుబట్టడం లేదని స్పష్టం చేశాడు. శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో నా అన్న యూసఫ్ పఠాన్‌తో కలిసి నేను అద్భుతమైన విజయాన్ని అందించా. కేవలం 27-28 బంతుల్లో 60 పరుగులు చేయాల్సిన క్లిష్ట పరిస్థితుల్లో జట్టును గెలిపించాం. మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేసిన తర్వాత కూడా నన్ను ఏడాది పట్టు పక్కనపెట్టారు. ఆ సిరీస్ అనంతరం న్యూజిలాండ్ పర్యటనలో నాకు ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదు.





## రెండో వన్డేలో భారత ఏ జట్టు సంచలన విజయం

భారత ఏ మహిళా క్రికెట్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. టీ20 సిరీస్‌లో ఓటమి తర్వాత, వన్డే సిరీస్‌లో టీమ్ ఇండియా అద్భుతంగా పుంజుకుంది. ఆస్ట్రేలియా-ఎతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో భారత ఏ జట్టు, రెండో వన్డేలో 2 వికెట్ల తేడాతో సంచలన విజయం సాధించి, సిరీస్‌ను కైవసం చేసుకుంది. చివరి ఓవర్‌లో ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్ బ్రిస్బేన్‌లో జరిగింది. బౌలింగ్‌లో మిన్ను మణి, బ్యాటింగ్‌లో లోయర్ ఆర్డర్ చేసిన అద్భుతమైన పోరాటం ఈ చారిత్రక విజయానికి కారణం. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా-ఎ జట్టు, 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 265 పరుగులు చేసింది. ఆ జట్టు తరపున ఓపెనర్ ఎలిస్సా హీలీ 91 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడగా, కిమ్ గార్త్ 41 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. కానీ, ఇతర బ్యాట్స్‌మెన్ 30 పరుగుల మార్క్‌ను కూడా దాటలేకపోయారు. దీనికి ప్రధాన కారణం భారత బౌలర్ల అద్భుత ప్రదర్శన. భారత్ తరపున మిన్ను మణి తన స్పిన్‌తో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌లను తీవ్రంగా ఇబ్బంది పెట్టి 3 కీలక వికెట్లు తీసింది. సాయిమా ఠాకూర్ 2 వికెట్లు తీయగా, టిటాస్ సాధు, రాధా యాదవ్, ప్రేమ రావత్, తనుజా కన్వర్ ఒక్కో వికెట్ పడగొట్టారు. 266 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత ఏ జట్టుకు ఆరంభం అంత బాగా లేదు. ఒక దశలో 157 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఓపెనర్ యాస్తిక భాటియా 66 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడినప్పటికీ, టాప్ ఆర్డర్‌లో ఆమెకు ఎవరూ సహకరించలేదు. కానీ, లోయర్ ఆర్డర్ నుండి అద్భుతమైన పోరాటం మొదలైంది. రాధా యాదవ్ 60 పరుగులు చేసి జట్టును నిలబెట్టగా, తనుజా కన్వర్ 50, ప్రేమ రావత్ 32 పరుగులతో నాటౌట్‌గా నిలిచి చివరి ఓవర్‌లో జట్టుకు విజయాన్ని అందించారు. ఆస్ట్రేలియా వంటి బలమైన బౌలింగ్ అటాక్‌ను ఎదుర్కొని సాధించిన ఈ విజయం చాలా గొప్పది. ఈ విజయంతో భారత ఏ మహిళా క్రికెట్ జట్టు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 2-0తో అజేయ ఆధిక్యాన్ని సాధించి సిరీస్‌ను గెలుచుకుంది. అంతకు ముందు మొదటి మ్యాచ్‌లోనూ భారత జట్టు 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇప్పుడు చివరి వన్డే ఆగస్టు 17న జరగనుంది. ఆ తర్వాత ఒక అనధికారిక టెస్ట్ మ్యాచ్ కూడా ఉంది.

## కూలీని డామినేట్ చేస్తున్న వార్ 2

రెండు బిగెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమాలైన వార్ 2, కూలీ సినిమాలు భారీ అంచనాలు మధ్య థియేటర్స్‌లో అడుగుపెట్టాయి. కానీ రెండు ఒక రకమైన టాక్ తెచుకున్నాయి. రెండు సినిమాలలో కథ, కథనాలు ఆశించిన మేర లేవు. కూలీ ప్యూర్ మాస్ యాక్షన్ సినిమాగా తెరకెక్కగా వార్ 2 స్పై యాక్షన్ సినిమాగా తెరకెక్కింది. ఈ రెండు సినిమాలకు నెగిటివ్ టాక్ అంతగా పనిచేయలేదని చెప్పాలి. ఉదయం ఆటలు నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా కూడా ఫస్ట్, సెకండ్ షోలు హౌస్ ఫుల్ బోర్డ్స్ పెట్టాయి. తోలి రోజు సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కూలీ డామినేషన్ చూపించింది. బుక్ మై షోలో గంటకు 34వేల టికెట్స్‌తో దూసుకెళ్ళింది. అలాగే వార్ 2కు 32వేలకు పైగా బుకింగ్స్‌తో జోరు చూపించింది. అయితే సెకండ్ షోస్ నుండి వార్ 2 లీడ్ తీసుకుంది. నేడు రెండవ రోజు వార్2 గంటకు 62.44 వేల టికెట్స్‌తో సెన్సేషన్ క్రియేట్ చేసింది. కూలీ 39.47 వేల బుకింగ్స్ తో డే 2 ని సాలిడ్‌గా స్టార్ట్ చేసింది. మొదటి రోజు ఎన్టీఆర్ సినిమాను రజిని సినిమా డామినేట్ చేయగా రెండవ రోజు రజనీ సినిమాను ఎన్టీఆర్ సినిమా పూర్తిగా డామినేట్ చేసింది.



నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
CINEMA సినిమా



## హరిహర వీరమల్లుకు నష్టాల దెబ్బ

### జీఎస్టీ కోసం బయ్యర్ల ఆందోళన

పవన్‌కళ్యాణ్ ప్రధానపాత్రలో నటించిన హరిహర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌ను అందుకున్న విషయం తెలిసిందే. రూ.250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి దాదాపు రూ.100 కోట్ల నష్టం వచ్చినట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పక్కన బెడితే ఈమూవీ ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేకపోయింది అనేవిషయం ప్రస్తుతం బయ్యర్లలో ఆందోళన కలిగిస్తుంది. దీంతో ఈ సినిమా బ్రేక్- ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని ఎవరు భరిస్తారు అనే చర్చ ఇప్పుడు టాలీవుడ్‌లో మొదలైంది. విడుదలకు ముందు తెలుగు రాష్ట్రాల్లో కలిపి హరిహర వీరమల్లు దాదాపు రూ. 100 కోట్ల బిజినెస్‌ని జరిపినట్లు- సమాచారం. అయితే ఈ రూ.100 కోట్లకి జీఎస్టీ కింద సుమారు రూ. 18కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. సినిమా హిట్ అయితే పెద్దగా ఈ విషయాన్ని ఎవరు పట్టించుకోరు. కానీ ఫ్లాప్ అయితే బయ్యర్లతోపాటు నిర్మాతలలో కూడా ఆందోళన ఉంటుంది. ఇక ట్రేడ్ వర్గాల ప్రకారం.. సినిమా బ్రేక్- ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని నిర్మాతే భరించాల్సి ఉంటుంది. దీంతో ఈ విషయంపై బయ్యర్లు నిర్మాతలు కలవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది.

## బిపాసా కండలు.. మగవారిలా!

- బిపాసాపై గతంలో చేసిన వ్యాఖ్యలు వైరల్
- క్షమాపణలు చెప్పిన మృణాల్ ఠాకూర్



మృణాల్ ఠాకూర్ ఈ మధ్య వరుస కాంట్రవర్సీల్లో ఇరుక్కుంటోంది. మొన్ననే ధనుష్‌తో డేటింగ్ అంటూ వార్తల్లోకిఎక్కింది. అది నిజం కాదంటూ ఎట్టకేలకు క్లారిటీ ఇచ్చింది. ఇప్పుడు ఆమె పాత వీడియోపై తెగ కాంట్రవర్సీ నడుస్తోంది. దానిపై తాజాగా క్షమాపణలు చెప్పింది. గతంలో బిపాసా బసు మీద చేసిన పాత వీడియో వైరల్ కావడంతో మృణాల్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దాంతో ఇన్‌స్టాలో పోస్టు పెట్టింది మృణాల్. తాను 19 ఏళ్ల వయసులో అలా మాట్లాడానని.. అప్పుడు తెలివి తక్కువగా మాట్లాడినట్టు ఒప్పుకుంది. అప్పుడు నాకు పెద్దగా తెలియదు. అసలైన అందం అంటే ఏంటో ఇప్పుడే నాకు తెలుస్తోంది. అది చాలా విలువైంది. మనసుతో చూసే దాంట్లోనే అందం ఉంటుంది. కంటితో కాదు. అప్పుడు తప్పుగా మాట్లాడాను అని నాకు ఇప్పుడు అర్థం అవుతోంది. అది ఇంత పెద్ద ఇష్యూ అవుతుందని అనుకోలేదు అంటూ క్షమాపణలు చెప్పింది మృణాల్. అసలు విషయం ఏంటంటే.. మృణాల్ 19 ఏళ్ల వయసులో ఓ ఇంటర్వ్యూలో బిపాసా బసుపై సెటైర్లు వేసింది. బిపాసా బసు కంటే తానే అందంగా ఉంటానని చెప్పింది. బిపాసా కండలు తిరిగిన మగవారిలాగా ఉంటుందని.. ఆమె కంటే తాను బెటర్ అంటూ చెప్పింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. బాలీవుడ్ సెలబ్రిటీలు మృణాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిపాసా కూడా ఫైర్ అయింది. దెబ్బకు మృణాల్ దిగొచ్చి సారీ చెప్పింది.



Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.